

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
08 పేజీలు శుక్రవారం 01 డిసెంబర్ 2023 www.navatelangana.com

రెండు నెలలుగా సాగుతున్న ఎన్నికల ప్రక్రియ చివరి ఘట్టానికి చేరుకుంది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న పోలింగ్ గురువారం ముగిసింది. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా అభ్యర్థుల భవితవ్యం ఈవీఎంలో దాగి ఉంది. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరిగిన పోలింగ్ ఉమ్మడి నల్గొండ జిల్లాలో ప్రశాంతంగా ముగిసింది. ఆయా నియోజకవర్గాల్లో చెదురు ముదురు ఘటనలు తప్ప పోలింగ్ సజావుగా సాగింది. ఉమ్మడి జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లోనూ ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలింగ్ కేంద్రాలు ఓటర్లతో పోటెక్కింది. ఉదయం నుంచి 12 గంటల వరకు పోలింగ్ అధికంగా జరగగా అప్పటి నుంచీచి మధ్యాహ్నం మూడు గంటల వరకు పోలింగ్ కొంత మందకొడిగా సాగింది. ఆ తర్వాత అన్ని పోలింగ్ కేంద్రాలు ఓటర్లతో కిక్కిరిసిపోయాయి. సాయంత్రం 5గంటల లోపు పోలింగ్ కేంద్రాలకు వచ్చిన వారందరికీ కొన్ని నియోజకవర్గాల్లో స్లిప్పులిచ్చి రాత్రి పొద్దుపోయేంతవరకు వారితో ఓట్లు వేయించారు. పోలింగ్ ప్రక్రియ పూర్తికాగానే ఈవీఎంలను సీజ్ చేసి గట్టి బందోబస్తు నడుమ నల్గొండలోని స్ట్రాంగ్ రూమ్‌కు తరలించారు. అభ్యర్థుల భవితవ్యం ఈవీఎంలో ఉన్నది. ఈనెల 3న కౌంటింగ్ నిర్వహించనుండగా మధ్యాహ్నం లోపు ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా అభ్యర్థుల గెలుపుల వివరాలు వెల్లడికానున్నాయి.



ఈవీఎంలో.. భవితవ్యం..!

- గెలుపు పై అభ్యర్థుల ధీమా
- పోలింగ్ సర్వే అంచనాలు
- చెదురుముదురు ఘటనలతో ముగిసిన పోలింగ్
- 3న తేలనున్న ఫలితాలు

నవతెలంగాణ- మిర్యాలగూడ

ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ఆలేరు, మిర్యాలగూడ, దేవరకొండతోపాటు మరికొన్ని నియోజకవర్గాల్లో చెదురు ముదురు సంఘటనలు తప్ప పోలింగ్ ప్రశాంతంగా సాగింది. మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డలో దొంగ ఓట్లు వేస్తున్నారని కాంగ్రెస్ కార్యకర్తలు ఆందోళనకు దిగారు ఆ సమయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య గొడవ జరిగింది. కార్యకర్తల మధ్య తీవ్ర వాగ్వాదం జరగగా బీఆర్ఎస్ అభ్యర్థి భాస్కరరావు అక్కడికి చేరుకొని కాంగ్రెస్ కార్యకర్తలకు వార్నింగ్ ఇచ్చారు. సీతారాంపురంలోని ఓ పోలింగ్ బూత్‌లో కాంగ్రెస్ ,బీఆర్ఎస్ , మిగతా 7లో...



భువనగిరిలో 102ఏండ్ల వయస్సులో ఓటేసిన వృద్ధురాలు



సాగర్ డ్యాంపై ఉద్రిక్తత

- డ్యాం భద్రత బలగాలు , ఆంధ్ర పోలీసుల మధ్య ఘర్షణ
- రైట్ బ్యాంకు ప్రధాన గేట్ నుంచి చొచ్చుకొచ్చిన ఆంధ్ర పోలీస్ బలగాలు
- అడ్డుకున్న ఎస్పీఎఫ్ కానిస్టేబుళ్లపై దాడి
- డ్యాం భద్రత సీసీ కెమెరాలు ధ్వంసం
- దౌర్జన్యాలను చిత్రీకరిస్తున్న సెల్‌ఫోన్లను సైతం పగలగొట్టిన వైనం
- 13వ గేట్ వరకూ తమదే నంటూ దౌర్జన్యం

వివరాలు మెయిన్‌లో..



ఎలక్షన్ ఏజెంట్‌గావెళ్తే దాడులకు పాల్పడ్డారా

- డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

వివరాలు మెయిన్‌లో..



సాగర్‌లో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని పైలాన్ హిల్ కాలనీలో గురువారం ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు బందోబస్తును ఏర్పాటు చేశారు. నందికొండ మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 14 బూతులకు గాను మొత్తం 13,305 మంది ఓటర్లు ఉండగా 7,676 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని హిల్ కాలనీ 99వ బూతులో కాంగ్రెస్ మాజీ ఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, సాగర్ అభ్యర్థి జయవీర్ కుటుంబ సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

దేవరకొండలో ప్రశాంతంగా పోలింగ్

ఓటు ధ్రువీకరణలో ఈవీఎంల ఆలస్యం

5 గంటల వరకు బారులు తీరిన ఓటర్లు

74.49 శాతం పోలింగ్ నమోదు

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ (ఎస్‌టి) అసెంబ్లీ నియోజకవర్గంలో గురువారం పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. అక్కడక్కడ చిన్నచిన్న వాదోపవాదాలు తప్ప ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదు. మండలంలోని తాటికోల్ గ్రామంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలు పోలింగ్ చిట్టీల పంపిణీ సందర్భంగా వాదోపవాదులు జరగడంతో దేవరకొండ సీఐ నాగభూషణం రావు ఇరు పార్టీల కార్యకర్తలకు నచ్చజెప్పి పంపించారు. ఈవీఎంలు ఓటు ధ్రువీకరణలో ఆలస్యం కావడంతో ఓటు వేసేందుకు గంటల కొద్ది క్యూలో నిలబడవలసి వచ్చింది. మండలంలోని కట్టకుమ్ము తండా పోలింగ్ కేంద్రంలో ఈవీఎం మొరాయించడం వల్ల మరొక ఈవీఎం మార్చడంతో అరగంట ఆలస్యం అయ్యింది. 310 పోలింగ్ కేంద్రాలలో 1200కు పైగా ఓట్లు ఉన్న పోలింగ్ కేంద్రాలలో సాయంత్రం 5 గంటల వరకు ఓటర్లు బారులుగా నిలిచారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ 9 గంటల వరకు 9.58 శాతం పోలయ్యింది. 11 గంటలకు 27.23 శాతం, మధ్యాహ్నం 1 గంట వరకు33.04 శాతం, సాయంత్రం 3 గంటల



వరకు55.27 శాతం, 5గంటల వరకు74.74 శాతం పోలింగ్ నమోదయింది, దేవరకొండ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవీంద్ర కుమార్ మండలంలోని రత్య తండాలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ ఖిల్లాపై మరోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని కమలాపురం గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి నేనావత్ బాలునాయక్ దంపతులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

నియోజకవర్గంలో ప్రశాంతంగా పోలింగ్



నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గంలో గురువారం జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభమై సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ కొనసాగింది. ఉదయం నుంచి ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోవడానికి బారులు తీరినారు. మధ్యాహ్నం వరకు ఓటర్ల జోరు కొనసాగింది. గ్రామాలలో ఓటర్లు ఉదయం పూట అధికంగా ఓట్లు వేశారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం మున్సిపాలిటీ కేంద్రంలోని వాసవి కళాశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్ పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర షీప్ అండ్ గోట్ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ సతీమణితో కలిసి పాలెం గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎన్నికల అధికారులు తగు చర్యలు తీసుకున్నారు.

86.67 శాతం పోలింగ్..

నకిరేకల్ నియోజకవర్గంలో 2,50,547 మంది ఓటర్ల గాను 2,17,149 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. రామన్నపేట మండలంలో 44,183 మంది ఓటర్లకు 37, 929 మంది, చిట్యాల మండలంలో 46,831 మంది ఓటర్ల గాను 40,894 మంది, నార్కెట్ పల్లి మండలంలో 42వేల609 మంది ఓటర్ల గాను 36,579 మంది, కట్టంగూరు మండలంలో 36వేల 642 మందికి గాను 32,439 మంది, నకిరేకల్ మండలంలో 49,812 మంది ఓటర్ల గాను 42వేల558 మంది, కేతపల్లి మండలంలో 30,470 మంది ఓటర్ల గాను 26,750 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

నార్కట్‌పల్లిలో 88 శాతం పోలింగ్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిశాయి. మండల వ్యాప్తంగా 29 గ్రామపంచాయతీల్లోని 58 పోలింగ్ కేంద్రాల్లో 41,446 మంది ఓటర్లు గాను 36,621 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండల వ్యాప్తంగా ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదు. బ్రాహ్మణవెల్లంల 160 పోలింగ్ కేంద్రంలో ఉదయం ఏడు గంటల పది నిమిషాల నుంచి 7 గంటల 40 నిమిషాల వరకు ఈవీఎం మొరాయించింది. మండల వ్యాప్తంగా 88 శాతం ఓట్లు నమోదైనట్లు ఎన్నికల అధికారులు పేర్కొన్నారు.



ఆదర్శ కేంద్రాలుగా ప్రత్యేకంగా పోలింగ్ కేంద్రాలు..

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు మహిళల కోసం ప్రత్యేకంగా పోలింగ్ కేంద్రాలను ఎంపీడీవో యాదగిరి గౌడ్ సారధ్యంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక పాఠశాలలో ప్రత్యేకంగా ఒక్కొక్క కేంద్రాన్ని ముస్తాబు చేశారు. మండల పరిధిలోని బ్రాహ్మణ వెల్లంల కొత్తగూడెం గ్రామాలకు అతి సమస్యత్మక కేంద్రాలుగా గుర్తించి ప్రత్యేక బలగాలను ఏర్పాటు చేశారు. ఓటు హక్కును వినియోగించుకున్న జడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే లింగయ్య మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామంలో జడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, బ్రాహ్మణ వెల్లంల లో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల సరళని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం మండలంలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిశీలించారు.

'కేసీఆర్ అభివృద్ధికే నా ఓటు'



నవతెలంగాణ-మర్రిగూడ

తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు నడుపుతున్న కేసిఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ కారు గుర్తుకే తన తొలి ఓటు అని చెరుకు శృతి అన్నారు. గురువారం ఓటు వేసిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయి. తప్పకుండా తెలంగాణలో మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.

కేతెపల్లిలో పోలింగ్ ప్రశాంతం

నవతెలంగాణ-కేతపల్లి

కేతపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో గురువారం అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. నకిరేకల్ నియోజకవర్గం సిపిఐ(ఎం) పార్టీ అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులు తన సతీమణి వెంకటమ్మ లు సొంత గ్రామమైన ఇనుపాములలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో తమఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఓటు హక్కు వినియోగించుకున్న ఎంపీపీ

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల పోలింగ్లో కొండమల్లేపల్లి మండల ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి తన స్వగ్రామమైన చింతకుంట్ల గ్రామంలో పోలింగ్ కేంద్రంలో ఓటు వేసి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

స్వల్ప ఉద్రిక్తతల నడుమ పోలింగ్ పూర్తి

నవతెలంగాణ-వేములపల్లి



మండలంలోని గ్రామాల్లో స్వల్ప ఉద్రిక్తతల నడుమ గురువారం అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యాయి. మండలంలోని ఆమనగల్ ,లక్ష్మీదేవి గూడెం ,శెట్టిపాలెం, మొల్కా పట్నం, రావులపెంట, వేములపల్లి గ్రామాల్లో కార్యకర్తల నడుమ స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. పోలీసుల రాకతో గొడవ సద్దుమణిగింది. అధికంగా ఓటర్లు కలిగి ఉన్న ఆమనగల్, శెట్టిపాలెం గ్రామాల్లో ఎన్నికలు ఆలస్యంగా మగిశాయి. సాయంత్రం 6: 30 గంటల వరకు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. హెూమ్ ఓటింగ్ చేపట్టకపోవడం వల్ల వృద్ధులు, వికలాంగులు ట్రై సైకిల్ పై సహాయకుల తో వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికలు ముగిసే సమయానికి 90శాతానికి పైగా ఓటింగ్ నమోదు అయినట్లు సమాచారం.

'బీఆర్ఎస్‌కు ఓట్లు వేసిన ప్రజలకు కృతజ్ఞతలు'

నవతెలంగాణ-చిట్యాల టౌన్

ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ ఈ రోజు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసిన ఓటర్లందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ అన్నారు. చిట్యాలలో విలేకరులతో మాట్లాడుతూ ప్రజలందరూ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై పూర్తి విశ్వాసాన్ని చూపారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ ల పథకాలను ప్రజలు విశ్వసించలేదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ తోనే సుస్థిర పరిపాలన అందుతుందని ప్రజలు విశ్వాసాన్ని చూపారని ఆయన అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మంత్రి జగదీశ్ రెడ్డి నాయకత్వంలో మెజార్టీ స్థానాలు బీఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నకిరేకల్ నియోజకవర్గంలో చిరుమర్తి లింగయ్య మూడోసారి విజయాన్ని సాధిస్తారని అన్నారు. సూదూర ప్రాంతాల నుండి ప్రాంతాల నుండి స్వచ్ఛందంగా ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోవడానికి వచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు.

91.67 శాతం ఓట్లు నమోదు

నవతెలంగాణ-చందూరు



మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గం మొత్తం ఓట్లు 25,2648 ఓట్లకు గాను ఈ ఎన్నికల్లో 231595 ఓట్లు పోల్ అయినాయి. పురుషులు -116515, మహిళలు 115079, మొత్తం ఓట్లు -231595 పోలైనట్లు,పోల్ పర్సెంటేజ్ 91.67 శాతం నమోదు అయినట్లు మునుగోడు ఎన్నికల అధికారి కే దామోదర్ రావు తెలిపారు. బి ఆర్ ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఓటింగ్ ఎలా జరుగుతుందని అడిగి తెలుసుకున్నారు. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
శుక్రవారం | డిసెంబర్ 01, 2023 | www.navatelangana.com


ఆత్మకూర్‌ఎస్‌లో..


హుజూర్‌నగర్‌లో...

ప్రశాంతంగా ఓటింగ్ ప్రక్రియ

- భారీగా బారులు తీరిన ఓటర్లు
- ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొన్న యువత

నవతెలంగాణ-తుంగతుర్తి

సాధారణ ఎన్నికల్లో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో ప్రజలు ఓటు హక్కు వేసేందుకు ఉదయం ఏడు గంటల నుండి పోలింగ్ కేంద్రాలకు చేరుకొని తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు.ఓటింగ్ శాతం గంట గంటకు పెరుగుతూ పోయింది. 87.51 శాతం నమోదైంది. చాలా కేంద్రాల్లో ఉదయము ఓటింగ్ ప్రక్రియ మందకోడిగా సాగిన మధ్యాహ్నం వరకు ఓటర్లు పెద్ద ఎత్తున పోలింగ్ కేంద్రాలకు చేరుకొని ఓటు వేసేందుకు బారులు తీరారు.పోలింగ కేంద్రాలలో చాలా చోట్ల సరిపోను వీల్‌చైర్స్ లేకపోవడం వల్ల వృద్ధులు ఇబ్బందులు పడ్డారు.దీంతో వారిని వారి వారి కుటుంబసభ్యులు ఎత్తుకొని పోలింగ్‌కేంద్రాలకు తీసుకెళ్లి ఓటు వేయించారు.మహిళలు, వృద్ధులు, యువతి యువకులు పెద్ద ఎత్తున పోలింగ్ కేంద్రాలకు చేరుకొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తొలిసారి ఓటు హక్కు వినియోగించుకుంటున్న యువతీ యువకులు చాలా ఉత్సాహంగా ఓటింగ్ ప్రక్రియలో పాల్గొన్నారు. పోలింగ్ కేంద్రాలలో వృద్ధులకు సరైన సౌకర్యాలు కల్పించపోవడం, చాలా సమయం వరకు క్యూలైన్‌లో నిలబడడం వల్ల ఇబ్బందులు పడ్డారు. ప్రధాన పార్టీలు సైతం ఓటర్లను తమ వైపు ఆకర్షించేందుకు డబ్బు, మద్యాన్ని విపరీతంగా సరఫరా చేశాయి.మరోవైపు హైదరాబాద్,విజయవాడ తదితర ప్రాంతాల్లో వలస వెళ్లిన తమ గ్రామస్తులను ఊరికి రప్పించి ఓటు వేయించేందుకు ముందుగానే వారికి డబ్బులు ఇచ్చి గ్రామానికి రప్పించడంలో ప్రధాన పార్టీలు ప్రధాన పాత్ర


నాగారంలో..

వహించాయని సమాచారం. ఏదేమైనా అభ్యర్థుల భవిష్యత్ ఈవీఎం యంత్రాలలో నిక్షిప్తమై ఉన్నది. పక్కాగా లెక్క తేలితేనే అభ్యర్థుల భవిష్యత్ తేలనుంది .గెలుపుపై ఎవరికి వారే ధీమా వ్యక్తం చేస్తూ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

అర్వపల్లి : మండలంలోని 17 గ్రామ పంచాయతీ పరిధిలో 33 పోలింగ్‌కేంద్రాల్లో ప్రశాంతంగా ఎన్నికలు ముగిశాయి.అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికల అధికారులు పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం వరకు ఓటర్లు బారులు తీరారు.మండలకేంద్రంలోని పోలింగ్ కేంద్రాలను బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిశోర్‌కుమార్, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మందుల సామేల్ పోలింగ్‌కేంద్రాలను సందర్శించి పరిశీలించారు.మండలంలో ఈసారి స్థానిక సంస్థల ఎన్నికల కంటే ఓటర్లు తమ ఓటును వినియోగించుకున్నారు.మన్నె రేణుక లక్ష్మీ నర్సయ్యయాదవ్ కుంచమర్తిలో ఓట వేశారు.జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ అర్వపల్లిలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

చివ్వెంల: మండలంలో ఏర్పాటుచేసిన 47 పోలింగ్ కేంద్రాల్లో ఉదయం సమయంలో పోలింగ్ కొంత స్లోగా సాగినా మధ్యాహ్నం సమయంలో యువత అంతా ఓటు హక్కును వినియోగించుకున్నారు.మండలకేంద్రంలో వైస్‌ఎంపీపీ జూలకంటి జీవన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్‌మారినేని సుధీర్‌రావు, పాచ్యనాయక్ తండాలో ఎంపీపీ ధరావత్ కుమారిబాబు నాయక్, చందుపట్లలో జెడ్పీటీసీ భూక్యా సంజీవనాయక్ ఓటుహక్కును వినియోగించుకున్నారు.మండలంలోని వివిధ పోలింగ్‌కేంద్రాలను బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సంకినేని వెంకటేశ్వరరావు సందర్శించారు.

నేరేడుచర్ల: నేరేడుచర్ల పట్టణంతో పాటు మండలంలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.మండలంలోని కందులవారి గూడెం గ్రామంలో బూతు నెంబర్ 41లో గంట సేపు ఈవీఎం మొరాయించింది.విషయం తెలుసుకున్న సాంకేతిక సిబ్బంది పోలింగ్ బూత్‌కు చేరుకొని మరమ్మతులు చేయడంతో ఎనిమిది గంటల తర్వాత పోలింగ్ ప్రారంభమైంది.నేరేడుచర్లలోని చింతబండ ప్రాథమిక పాఠశాలలో పోలింగ్ బూత్‌లో బీజేపీ అభ్యర్థి చల్లా శ్రీలతారెడ్డి, బీఎస్పీ అభ్యర్థి రాపోలు నవీన్ కుమార్ లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. నేరేడుచర్ల మండలంలో 26 కేంద్రాల్లో 43 పోలింగ్ బూతులు ఏర్పాటు చేశారు.ప్రతి కేంద్రంలో పోలింగ్ అధికారి, అసిస్టెంట్ పోలింగ్ అధికారి తో పాటు సిబ్బంది, ఒక సీఐ ఇద్దరు ఎస్ఐలు 8 మంది ఏఎస్ఐలు 21 మంది, పోలీస్ కానిస్టేబులు, 35 మంది హోంగార్డులు సమస్యాత్మక గ్రామాలైన మేడారం, కల్లూరు, పెంచికల్ దిన్నె, దిర్శించర్ల గ్రామాలకు మూడు సెక్షన్ల ఆర్మ్‌డ్ సిబ్బంది నాలుగు రూట్లుగా ఏర్పాటుచేసి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలింగ్ నిర్వహించారు. తొలిసారి ఓటు హక్కు పొందిన పలువురు యువతీ యువకులు ఓటింగ్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు.నేరేడుచర్ల ఎస్ఐ పరమేష్ ఆధ్వర్యంలో శాంతిభద్రతలను పర్యవేక్షించారు.

గరిడేపల్లి : మండలంలో ఒకటి రెండు సంఘటనల మినహా పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. మండలంలోని వెలిదండ, తాళ్లమొల్కాపురం, గడ్డిపల్లిలో చెదురుమెదురు సంఘటనలు జరిగాయి. వెలిదండ గ్రామంలో మాత్రం ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగి రాళ్లు రువ్వుకున్నారు. ఈసంఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. గ్రామంలో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. సంఘటనాస్థలానికి పోలీసులు చేరుకుని ఇరువర్గాలను చెదరగొట్టారు.మండలంలో 42 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేయగా, పోలింగ్ ఉదయం నుంచే ఓటర్లు పెద్ద సంఖ్యలో బారులు తీరారు. కీతవారిగూడెంలో ఈవీఎంలు వరుస క్రమం తప్పుగా ఉందంటూ దాన్ని మార్చాలను నాయకులు కోండంతో దానిని వరుస క్రమం మార్చారు.తాళ్లమొల్కాపురం గ్రామంలో ఇరువర్గాల మధ్య స్వల్ప ఘర్షణ జరిగింది.పోలీసుల చొరవతో సద్దుమణిగింది. మండలంలోని సమస్యాత్మక గ్రామాలను గుర్తించి ముందస్తుగా అవసరమై బందోబస్తు ఏర్పాటుయడంతో ఎలాంటి ఉద్రిక్తతలు చోటుచేసుకోలేదు. వెలిదండలో తప్ప మండలంలోని అన్ని గ్రామాల్లో పోలింగ్ ప్ర శాంతంగా ముగిసింది.మండలంలోని మొత్తం ఓటర్లు 45632,పోలింగ్ అయిన ఓటర్లు 39573,మండలం శాతం 86.73 పోలింగ్ నమోదైంది.


గరిడేపల్లిలో..

పోలింగ్ ఆరంభంలో మొరాయించిన ఈవీఎంలు

కోదాడరూరల్:నియోజకవర్గంలో గురువారం ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఉదయం ఐదున్నర గంటలకు పోలింగ్ ప్రారంభ సమయంలో ఎలక్ట్రానిక్ వోటింగ్ యంత్రాలు కొన్ని పోలింగ్ కేంద్రాల్లో మొరాయించాయి. మండల పరిధిలోని గణపవరం గ్రామంలో ఓటింగ్ యంత్రం మొరాయించడంతో గంటన్నర సేపు ఆలస్యంగా ఓటింగ్ మొదలుపెట్టారు. మరి కొన్నిచోట్ల పోలింగ్ మధ్యలో ఎలక్ట్రానిక్ యంత్రాలు మొరాయించడంతో ఎన్నికల అధికారులు వెంటనే వాటిని సరిచేసి పోలింగ్ ప్రక్రియను కొనసాగించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల కేంద్రాల వద్ద ఓటు వేసేందుకు జనాలు బారులు తీరారు. కొన్ని పోలింగ్ కేంద్రాల్లో ఏజెంట్లకు కూర్చోవడానికి కుర్చీలు కూడా లేవని ఏజెంట్లు వాపోయారు పలు మండలాల్లో డిఎస్పి ప్రకాష్, ఎలక్షన్ అబ్జర్వర్ శశి కుమార్ పోలింగ్ బూత్‌లను పరిశీలించారు.నడిగూడెం మండలం రామచంద్రాపురంలో ఓ ఓటరు పోలింగ్ కంపార్ట్మెంట్‌లో వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయడంతో ఎన్నికల నిబంధనల ఉల్లంఘున కింద నడిగూడెం పోలీస్‌స్టేషన్‌లో కేసు నవెూదైంది.మండలపరిధిలోని గణపవరం గుడిబండ గ్రామాలలో పోలింగ్ స్టేషన్ సమీపంలో ఆయా పార్టీలకు సంబంధించిన అభ్యర్థులు ఓటర్లను తమ పార్టీ గుర్తుకు వేయాలని పోటీలు పడుతూ ఓటర్లను ఇబ్బందుల గురి చేశారు. దీంతో స్వల్ప ఘర్షణలు గ్రామాలలో చోటు చేసుకున్నాయి. బరిలో నిలిచిన ప్రధాన పార్టీల అభ్యర్థులు బొల్లం మల్లయ్యయాదవ్, ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి పద్మావతి ఉత్తమ్, బీఎస్పీ అభ్యర్థి పిలుట్ల శ్రీనివాస్,ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి అంజియాదవ్, సీపీఐ(ఎం) అభ్యర్థి మట్టపల్లి సైదులు, బీసీవై పార్టీ అభ్యర్థి అబ్దుల్‌మాలిక్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాయంత్రం ఐదు గంటల వరకు 77.41శాతం పోలింగ్ పూర్తయిందని అధికారులు వెల్లడించారు.ఇంకా 10 కేంద్రాలలో ఓటింగ్ ప్రక్రియ కొనసాగుతుంది.


కోదాడలో..


నేరేడుచర్లలో...

హుజూర్‌నగర్: నియోజకవర్గంలో చెదురు మదురు సంఘటనలు తప్ప అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది ఉదయం 7 గంటల నుండి ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు ఉదయం కొంతమందికి తమ ఓటు హక్కును వినియోగించుకోగ మధ్యాహ్నం తర్వాత పూర్తిస్థాయిలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ప్రధాన పార్టీ అభ్యర్థులు బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నల మాద ఉత్తంకుమార్‌రెడ్డి, బీజేపీ అభ్యర్థి చల్లా శ్రీలతరెడ్డి నియోజకవర్గ పరిధిలోని ఏడు మండలాల్లో ఉన్న పోలింగ్ బూత్‌ల్లో తిరుగుతూ ఓటింగ్ సరళిని పరిశీలించుకుంటూ పోయారు.

ఆత్మకూరుఎస్ :సార్వత్రిక ఎన్నికల హడావిడి ముగిసింది. ఆత్మకూరు మండలంలో ప్రశాంతంగా ఓటింగ్ జరిగింది. గతంలో కంటే ఈసారి ఎన్నికలు ఓటింగ్ శాతం భారీగా పెరిగింది. ఉదయం ఏడు గంటలకి ఓటు వేసేందుకు ప్రజలు పోలింగ్ బూత్ వద్ద భారులు తీరారు.వలసవెళ్లిన వారిని పోటీలో ఉన్న పార్టీల అభ్యర్థుల కార్యకర్తలు ఓటు వినియోగించుకునేందుకు రప్పించారు. మండలంలో మొత్తం 42685 ఓట్లు ఉండగా 36007 ఓట్లు సాయంత్రం ఐదు గంటల వరకు పోలయ్యాయి. 84.36శాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. పోలైన ఓట్ల లో మహిళలు 17851ఓటు వేయగా పురుషులు 18155 మంది ఓటు వినియోగించుకున్నారు. పోలింగ్ కొనసాగుతుంది. బొప్పారం, మిడతనపల్లి ,బోరింగ్ తండా, గ్రామాల్లో రాత్రి వరకు పోలింగ్ కొనసాగుతుంది.టీపీసీసీ జనరల్ సెక్రెటరీ అద్దంకి దయాకర్ తన స్వగ్రామమైన నెమ్మికల్‌లో తన కుటుంబంతో కలిసి వినియోగించుకున్నారు.బొప్పారం గ్రామంలో జెడ్పీ వైస్‌చైర్మెన్ వెంకటనారాయణగౌడ్ ఓటు వేశారు. ఏపూరు 236 పోలింగ్ బూత్‌లో సాయంత్రం 5:30 తర్వాత ఈవీఎం బాక్స్‌లో పేపర్ బండల్ అయిపోవడంతో 15 నిమిషాలు ఓటింగ్‌ను నిలిపివేసి పేపర్ బెండల్ అమర్చిన తర్వాత ఓటింగ్‌ను కొనసాగించారు.

చిలుకూరు: చిలుకూరు మండలవ్యాప్తంగా 17 గ్రామాలలో బేతవోలు, చిలుకూరు తప్ప అన్ని గ్రామాలలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది.చిలుకూరు జెడ్పీహెచ్ఎస్‌లో నిర్వహించిన పోలింగ్ బూతులో ఉన్న ఈవీఎం ఒకటి 30 నిమిషాల పాటు మొరాయించింది.దీంతో అధికారులు మరో ఈవీఎం తెచ్చి పోలింగ్ సజావుగా జరిగేలా చర్యలు తీసుకున్నారు.బేతవోల్ గ్రామంలో కాంగ్రెస్,బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య స్వల్ప ఘర్షణ చోటు చేసుకున్నది.పోలీసులు జోక్యం చేసుకొని ఇరువురి కార్యకర్తలను చెదరగొట్టారు.ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరిగిన పోలింగ్ మండలంలో 17 గ్రామాలలో 88 శాతం నమోదైంది. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మండలవ్యాప్తంగా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

కాంగ్రెస్,బీఆర్ఎస్ వర్గీయుల మధ్య వాగ్వివాదం

మోతె: అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మండలపరిధిలోని సిరికొండ పోలింగ్‌కేంద్రంలో సమీపంలో గురువారం బీఆర్ఎస్, కాంగ్రెస్ వర్గీయుల మధ్య స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది కాంగ్రెస్ వర్గీయుల ఒకరు దళిత బంధువు గురించి ప్రస్తావించగా బీఆర్ఎస్,కాంగ్రెస్ వర్గీయుల మధ్య మాటల యుద్ధం ప్రారంభమై గొడవలు జరిగే దశలోకి చేరుకుంది.అప్పుడే పోలింగ్ కేంద్ర సందర్శనకు బీఆర్ఎస్ కోదాడ మాజీ ఇన్‌చార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి రాగా కాంగ్రెస్ వర్గీయులు అడ్డుకున్నారు.దీంతో ఇరువర్గాల మధ్య ఉద్రిక్తత చోటుచేసుకుంది.పోలీసులు జోక్యంచేసుకుని ఆయన్ను పోలింగ్‌కేంద్రంలోకి అనుమతించారు.

మద్దిరాలలో 80.90 శాతం పోలింగ్ నమోదు

మద్దిరాల:మండలకేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో సాయంత్రం ఐదు గంటల వరకు ప్రశాంతంగా ఎన్నికలు ముగిశాయి.మండలకేంద్రంలో కాంగ్రెస్,బీఆర్ఎస్‌ల మధ్య స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకున్న పోలీసులు సర్ది చెప్పడంతో సద్దుమణిగింది.మహిళలు, వృద్ధులు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామాలను కలిపి 80.90శాతం మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఎన్నికలను ప్రశాంతంగా జరగటం కోసం ఎస్సై రవీందర్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది తీవ్రంగా కృషి చేశారు.

నాగారంలో 79.39శాతం నమోదు

నాగారం : నాగారం మండల పరిధిలోని 14 గ్రామపంచాయతీలు 32 పోలింగ్ కేంద్రాలలో సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండలంలో మొత్తం ఓటర్ల సంఖ్య 23,691 గాను 19792 ఓట్లు పోలవగా మండలం మొత్తం 83.54శాతం పోలైనట్టు అధికారులు తెలిపారు. మండలంలోని మామిడిపల్లిలో అత్యధికంగా 94.96 ఓట్లు నమోదు కాగా అత్యల్పంగా ఈటూరు గ్రామంలో 79.39శాతం పోలయ్యాయి.

చింతలపాలెంలో 90.26 శాతం నమోదు

చింతలపాలెం: మండలవ్యాప్తంగా అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.మండలవ్యాప్తంగా మొత్తం ఓట్లు 26012కు గాను 23470 ఓట్లు పోలయ్యాయి.మండల వ్యాప్తంగా 90.26 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు పేర్కొన్నారు.


మోతెలో..

ఓటు వేసిన ఎమ్మెల్యే అభ్యర్థులు, ప్రముఖులు


ఓటు వేసిన మంత్రి జగదీశ్‌రెడ్డి


ఓటు వేసిన జూలకంటి రంగారెడ్డి


ఓటు వేసిన మల్లు లక్ష్మి


ఓటు వేసిన కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి


ఓటు వేసిన ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి


ఓటు వేసిన మట్టిపల్లి సైదులు


ఓటు వేసిన బొజ్జ చిన్నవెంకులు


ఓటు వేసిన కొండమడుగు నర్సింహా


ఓటు వేసిన గాదరి కిశోర్‌కుమార్


ఓటు వేసిన గొంగిడి సునీత, మహేందర్‌రెడ్డి


ఓటు వేసిన బీర్ల ఐలయ్య


ఓటు వేసిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పద్మావతి


ఓటు వేసిన వేముల వీరేశం


ఓటు వేసిన శానంపూడి సైదిరెడ్డి


ఓటు వేసిన బడుగుల లింగయ్యయాదవ్


ఓటు వేసిన కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి



ఓటు వేసిన జయవీర్‌రెడ్డి


ఓటు వేసిన కంచర్ల భూపాల్‌రెడ్డి


ఓటు వేసిన రామిరెడ్డి దామోదర్‌రెడ్డి


ఓటు వేసిన నల్లగొండ కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్


ఓటు వేసిన నల్లగొండ ఎస్పీ అపూర్వరావు


ఓటు వేసిన పైళ్ల శేఖర్‌రెడ్డి,


ఓటు వేసిన సూర్యాపేట కలెక్టర్ వెంకట్రావ్


ఓటు వేసిన గుత్తా సుఖేందర్‌రెడ్డి


ఓటు వేసిన దోనూరు నర్సిరెడ్డి


ఓటు వేసిన భువనగిరి కలెక్టర్


ఓటు వేసిన బూడిద భిక్షమయ్యగౌడ్


ఓటు వేసిన నోముల భగత్


ఓటు వేసిన కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి


ఓటు వేసిన పిల్లి రామరాజు


ఓటు వేసిన సందీప్‌రెడ్డి


ఓటు వేసిన రవీంద్రకుమార్


ఓటు వేసిన బాలునాయక్


ఓటు వేస్తున్న జానారెడ్డి


ఓటు వేసిన చిరుమర్తి లింగయ్య


ఓటు వేసిన రాజగోపాల్‌రెడ్డి


ఓటు వేసిన సామేల్


ఓటు వేసిన శ్రీనివాస్

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అడిషనల్ సీపీ తరుణ్ జోషి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మండలంలోని ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునేల పోలింగ్ బూత్ల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు చేశామని రాచకొండ అడిషనల్ సీపీ తరుణ్ జోషి గురువారం అన్నారు. చౌటుప్పల్ మండలంలోని పోలింగ్ కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.పోలింగ్ కేంద్రాల వద్ద తీసుకోవాల్సిన భద్రత చర్యలను అధికారులను సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.దేవేందర్ సబ్ ఇన్స్పెక్టర్ ధనుంజయ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) కోసం పనిచేసిన అందరికీ కృతజ్ఞతలు

- ఎమ్మెల్యే అభ్యర్థి కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భువనగిరిరూరల్

సీపీఐ(ఎం) కోసం పనిచేసిన వారందరికీ భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కొండమడుగు నర్సింహ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తన జీవిత సహచరిని కొండమడుగు నాగమణితో కలిసి తాను మండలంలోని ముత్తిరెడ్డిగూడెంలో ఓటు హక్కును వినియోగించుకున్నట్టు పేర్కొన్నారు. సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇచ్చిన పార్టీ రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీకి, 30 రోజులుగా గెలుపు కోసం అహర్నిశలు పనిచేసిన పార్టీ నాయకత్వానికి, క్యాడర్ కు, పార్టీ సభ్యులకు, సానుభూతిపరులకు, ప్రజానాట్యమండలి కళాకారులకు, సోషల్ మీడియా టీంకు, ఓట్లు వేసిన నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆలేరులో బీఆర్ఎస్ విజయం సాధించబోతుంది

- కుటుంబసమేతంగా ఓటుహక్కును వినియోగించుకున్న గొంగిడి సునీత

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

ఆలేరులో బీఆర్ఎస్ విజయం సాధించబోతుంది అని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట మండలంలోని వంగపల్లి గ్రామంలో గురువారం, గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి కుటుంబ సమేతంగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి అన్నారు. టుడే నాట్ హాలీడే, టుడే పోలింగ్ డే అన్నారు. 2018 ఎన్నికల్లో పోలింగ్ లో ఆలేరు రెండో ప్లేస్ లో నిలిచింది అని, ఈ సారి ఫస్ట్ ప్లేస్ దక్కించుకునేలా ప్రజలు తమ ఓటును వినియోగించుకోవాన్నారు.

జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

- మందకొడిగా ప్రారంభమైన పోలింగ్
- జిల్లా కేంద్రంలో ఓటు వేసిన అభ్యర్థులు
- కొన్నిచోట్ల స్వల్ప వివాదాలు
- సాయంత్రం 7 గంటల వరకు కొనసాగిన పోలింగ్
- గెలుపుపై ధీమాలో అభ్యర్థులు

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లాలో గురువారం నిర్వహించిన పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. జిల్లాలోని సూర్యాపేట, కోదాడ,తుంగతుర్తి హుజూర్‌నగర్ శాసనసభ నియోజకవర్గాల్లో ఉదయం 7 గంటల నుండి పోలింగ్ ఏర్పాట్లను అధికారులు సిద్ధం చేశారు.ఈ క్రమంలో జిల్లాలోని 1201 పోలింగ్ కేంద్రాలలో సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు. కాగా కొన్ని పోలింగ్‌కేంద్రాలలో ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభం కావాల్సి ఉండగా అధికారుల అలసత్వంతో ఏడున్నర తర్వాత పోలింగ్ ప్రారంభమైంది. అదేవిధంగా పోలింగ్ కేంద్రాలలో మహిళలకు, పురుషులకు కలిపి ఒకే పోలింగ్‌కేంద్రం ఏర్పాటు చేయడంతో ఇబ్బందులకు గురయ్యారు. వేర్వేరుగా కాకుండా ఒకే గదిలో ఒక్క ఇ.వి.ఎమ్ ను ఏర్పాటు చేయడంతో ఇబ్బందులకు గురయ్యారు. ప్రధానంగా మహిళలు, పురుషులు ఓటు వేయడానికి పక్కపక్కనే బారులు తీరారు. ఇది గాక పోలింగ్‌కేంద్రం లోపల ఏర్పాటు చేసిన ఈవీఎంల వద్ద వెల్తురు లేక ఈవీఎంలపై ఉన్న గుర్తులు కనిపించక ఓటర్లు అవస్థలు పడ్డారు.ఈ క్రమంలో పోలింగ్ శాతాన్ని పరిశీలిస్తే ఉదయం 9 గంటల వరకు హుజూర్నగర్ లో 6.8 శాతం కోదాడలో 10.76 శాతం సూర్యాపేటలో 9.33శాతంగా తుంగతుర్తి లో 11.03శాతంగా నమోదైంది .అదేవిధంగా 11 గంటలకు పరిశీలిస్తే హుజూర్నగర్ 23.67 కోదాడ 21.17 శాతం సూర్యాపేట 21.25 శాతం తుంగతుర్తి లో 23.6 శాతంగా నమోదయింది. ఒంటి గంటకు పరిశీలిస్తే హుజూర్‌నగర్‌లో 48.61 శాతం, కోదాడలో 38.3 శాతం సూర్యాపేటలో 36.43 శాతం తుంగతుర్తిలో 52.65 నమోదైంది. మూడు గంటలకు పరిశీలిస్తే హుజూర్‌నగర్‌లో 66 .96 కోదాడలో 59.13 శాతం సూర్యాపేటలో 56.57 శాతం తుంగతుర్తి లో 65.33 శాతం గా ఓటింగ్ నమోదైంది. చివరి ఐదు గంటల సమయానికి ఓటింగ్ శాతాన్ని పరిశీలిస్తే హుజూర్‌నగర్‌లో 74.11శాతం, కోదాడలో 77.41 శాతం సూర్యాపేటలో 72.45,తుంగతుర్తిలో 75.54 శాతంగా ఓటింగ్‌సరళి నమోదైంది.కాగా ఉదయం నుండి మందకొడిగా సాగినా పోలింగ్ మధ్యాహ్నం తర్వాత ఊపందుకుంది. ఈ క్రమంలో ఓటర్లు భారీ సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు.దీంతో ఐదు గంటలకు గడువు ముగియడంతో పోలింగ్ కేంద్రంలో లోపల ఉన్న వారి వరకు గేటు వేసి 7 గంటల వరకు పోలింగ్ నిర్వహించారు. ప్రధానంగా మహిళలకు ,పురుషులకు కలిపి ఒకే పోలింగ్‌కేంద్రం ఏర్పాటు చేయడంతో సమయం దొరకక అనేక మంది ఓటర్లు ఓటు వేయకుండానే వెనుదిరిగి వెళ్లిపోయారు.ఈ క్రమంలో 2018 లో పోలింగ్ సరళిని పరిశీలిస్తే హుజూర్‌నగర్‌లో 86.96 శాతం కోదాడలో 89.49శాతం సూర్యాపేటలో 87. 16 శాతం తుంగతుర్తి లో 86.34 శాతంగా ఓటింగ్ నమోదైంది.కాగా ప్రస్తుతానికి గతానికి ఓటింగ్ సరళిని పరిశీలిస్తే హుజూర్‌నగర్, కోదాడ, సూర్యాపేట, తుంగతుర్తిలలో ఓటింగ్ సరళి తగ్గడం గమనార్హం. ఈ క్రమంలో ప్రధానంగా ఓటర్లు ఓటు హక్కును తక్కువ సంఖ్యలో ఓటును వినియోగించుకున్నారు.ఈ క్రమంలో బీఆర్ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి దంపతులు ,కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, బీజేపీ అభ్యర్థి సంకినేని వెంకటేశ్వరరావు, బీఎస్పీ అభ్యర్థి వట్టెజానయ్య యాదవ్,రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్‌లు జిల్లా కేంద్రంలో సీపీఐ(ఎం) హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు లక్ష్మీ, జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, కుటుంబ సభ్యులు సూర్యాపేట మండలంలోని రాయినిగూడెంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా కలెక్టర్ వెంకట్రావు,అదనపు కలెక్టర్ ప్రియాంక ఓటు వేశారు. కాగా జిల్లా కేంద్రంలో కొన్ని పోలింగ్ కేంద్రాల వద్ద బీఆర్ఎస్,కాంగ్రెస్ ,బీజేపీ వర్గీయుల మధ్య స్వల్ప వివాదాలు మినహాయిస్తే పోలింగ్ ప్రశాంతంగా జరిగింది.అదేవిధంగా అభ్యర్థులు మాత్రం గెలుపుపై ఎవరి దీమాలో వారు ఉన్నారు. ఏది ఏమైనప్పటికీ అభ్యర్థుల భవితవ్యం ఈవీఎంలో నిక్షిప్తమైంది.ఈనెల 3వ తేదీన కౌంటింగ్‌తో అభ్యర్థుల భవితవ్యం తేలనుంది.



తుంగతుర్తిలో క్యూలో నిలబడ్డ ఓటర్లు

ప్రజాస్వామ్యంలో ఓటు అనేది ప్రజల ఆయుధం

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిశోర్‌కుమార్

నవతెలంగాణ-తుంగతుర్తి

ప్రజాస్వామ్యంలో ఓటు అనేది ప్రజలకు ఉన్న ప్రధాన ఆయుధం,వాళ్ల భవిష్యత్‌ను నిర్ణయించే హక్కును అవకాశాన్ని వదులుకోకుండా ప్రతి ఒక్కరూ తెలంగాణ శాసనసభకు జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.తిరుమలగిరి మండలకేంద్రంలోని ఫాతిమా స్కూల్లో 308 బూత్‌లో గురువారం తన ఓటుహక్కును సద్వినియోగం చేసుకున్నారు.కారు గుర్తుకు ఓటేసి మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యేలా చూడాలన్నారు.తనను ఈసారి గెలిపిస్తే మూడోసారి శాసనసభలో అడుగుపెడ్తానన్నారు.

ఓటేసిన సీపీఐ(ఎం) అభ్యర్థి మట్టిపల్లి సైదులు

నవతెలంగాణ-మోతె

మండలపరిధిలోని తన సొంత గ్రామమైన రాఘవపురం గ్రామంలో సిపిఎం అభ్యర్థి సైదులు వారి కుటుంబ సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఓటుహక్కు అనేది ప్రజాస్వామ్యానికి మూలస్తంభం

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మందుల సామేల్

నవతెలంగాణ-తుంగతుర్తి

ఏ ప్రజాస్వామ్యంలోనైనా ఓటు హక్కు అనేది ప్రాథమిక హక్కు, ఇది మన ప్రజాస్వామ్యానికి మూలస్తంభం, పౌరులు తమను ఎవరు పరిపాలించాలో, ఎలా పరిపాలించబడతారో చెప్పడానికి వీలు కల్పిస్తుందని కాంగ్రెస్ఎమ్మెల్యే అభ్యర్థి మందుల సామేల్ అన్నారు.శాసనసభకు జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో ధర్మారం గ్రామంలో తన ఓటుహక్కును వినియోగించుకుని మాట్లాడారు.ఓటు వేయగల సామర్థ్యం అనేది ఒక హక్కు మాత్రమే కాదు, బాధ్యత, ఎందుకంటే ఇది పౌరులందరికీ వాణిని వినిపించేలా వారి ప్రయోజనాలకు ప్రభుత్వంలో ప్రాతినిధ్యం వహించేలా చేస్తుందన్నారు.ప్రతి ఒక్కరూ తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైందన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

భారీ మెజార్టీతో గెలవబోతున్నాం

- నల్లగొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

ఎన్నికలలో తాము భారీ మెజార్టీతో గెలవబోతున్నామని ఎంపీ,కాంగ్రెస్ హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని అనంతగిరి రోడ్డు లో ఉన్న 182వ పోలింగ్ బూత్‌లో ఉత్తమ్ తన సతీమణి పద్మావతిరెడ్డితో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరుగుతున్నాయన్నారు.ప్రజల తీర్పు కాంగ్రెస్‌వైపేనని స్పష్టం చేశారు.రాష్ట్రంలో 70 స్థానాలతో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరనుందని తెలిపారు.కోదాడ,హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో భారీ మెజార్టీతో గెలుస్తామన్నారు.ప్రతి ఓటరు ఆలోచించి తమ హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్

ఓటు హక్కును ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు.గురువారం నడిగూడెం మండలపరిధిలోని కరివిరాల గ్రామంలో ఏర్పాటు చేసిన పోలింగ్ సెంటర్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య బద్ధంగా ప్రభుత్వ ఏర్పాటులో కుల, మత, వర్గాల కతీతంగా ప్రతి ఒక్కరికి అందే రాజ్యాంగపరమైన హక్కు ఓటు అని అన్నారు. కావున 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ యాతాకుల జ్యోతి, బొల్లం ఇందిరా, బొల్లం కల్యాణ్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని తెలుగుదేశం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ముత్తినేని సైదేశ్వరరావు అన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల సందర్భంగా పట్టణంలోని అనంతగిరి రోడ్డులో గల బూత్ నెంబర్ 182 లో ఆయన ఓటు హక్కును వినియోగించుకొని మాట్లాడారు. ప్రజల చేతిలోనే ప్రజాస్వామ్య పరిరక్షణ సాధ్యమన్నారు. దీనికి ఓటే అత్యంత కీలకమని ,మంచి నాయకున్ని ఎన్నుకునేందుకు ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలన్నారు.



స్వగ్రామంలో ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

మఠంపల్లి మండలంలోని తన స్వగ్రామమైన గుండ్లపల్లి గ్రామంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి తమ కుటుంబసభ్యులతో ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అతి ముఖ్యమైనదన్నారు.అభివృద్ధి చేసే నాయకులను గుర్తించి ఓటు వేయాలని కోరారు.

ఓటు హక్కు వినియోగించుకున్న మోత్కుపల్లి నర్సింహులు

నవతెలంగాణ-రాజాపేట

ఆలేరు మాజీ ఎమ్మెల్యే మాజీ మంత్రివర్యులు కాంగ్రెస్ నాయకులు మోత్కుపల్లి నరసింహులు రాజాపేట మండలంలోని తన సొంత గ్రామం పారుపల్లిలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. బీసీ సంక్షేమం రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్ కుమార్ ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్ కూడా సొంత గ్రామం లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. రాజపేట మండలంలో పోలింగ్ ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగిసింది. సందర్భంగా మోత్కుపల్లి నర్సింలు మాట్లాడుతూ బీర్ల ఐలయ్య 40 వేల భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జూకంటి ప్రవీణ్ కుమార్ రాపోలు లక్ష్మారెడ్డి,సీతాల వీరయ్య కాలే నర్సింలు ,గౌరవ బక్కయ్య, రావుల బాలరాజ,కడారు విజయ్, మోత్కుపల్లి రవీందర్, ఉపేందర్ పాల్గొన్నారు.

కట్టుదిట్టమైన భద్రత మధ్య పోలింగ్ నిర్వహణ

నవతెలంగాణ-ఆలేరుటౌన్


ఆలేరుటౌన్

ఆలేరు నియోజకవర్గ కేంద్రం మరియు మండలంలోని పలు గ్రామాలలో , శాసనసభ ఎన్నికల సందర్భంగా కట్టుదిట్టమైన బందోబస్తు మధ్య ఎన్నికలు జరిగాయి. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన పోలింగ్, మధ్యాహ్నం 12 గంటల వరకు మందకూడిగా సాగింది. మధ్యాహ్న భోజనం అనంతరం ఓటింగ్ పుంజుకుంది. ఎప్పటికప్పుడు ఎన్నికల అధికారి అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డి, సహాయ అధికారి తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి పోలింగ్ పరిస్థితిని సమీక్షించారు. పోలింగ్ కేంద్రం నుంచి 200 మీటర్ల వరకు ఎవరు కూడా గుమి కుడకుండా సిఆర్పిఎఫ్ కేంద్ర బలగాలతో పాటు, స్థానిక పోలీసులు ఎసిపి.శివరాంరెడ్డి, సీఐ. సురేందర్ రెడ్డి, ఎస్ఐ. వెంకట శ్రీను లో కట్టుదిట్టమైన భద్రతను చేశారు. పోలింగ్ బూతులలోకి మొబైల్ ఫోన్లు అనుమతించలేదు. మధ్యాహ్నం 12 గంటల తర్వాత ఓటర్ల రద్దీ పోలింగ్ బూత్ ముందు కనబడింది. సాయంత్రం ఇతరులు అధికంగా పోలింగ్ బూతులకు రావడం జరిగింది. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాలలోకి విలేకరులను పోలీసుల అనుమతించలేదు. ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో డీసీసీబీచైర్మెన్, పోలింగ్ ఏజెంట్ గొంగిడి. మహేందర్ రెడ్డి వాహనంపై కాంగ్రెస్ కార్యకర్తలు రాళ్లతో దాడి చేశారు.తీవ్ర ఉధృక్తత నెలకొంది. ఏసీపీశివరాం రెడ్డి ,సిఐ.సురేందర్ రెడ్డి, ఎస్సై. వెంకట్ శ్రీను లు ఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. 5 గంటల లోపు ఓటు వేసేందుకు క్యూ లైన్ కట్టిన వారికి ఉన ఓటు వేసేందుకు అనుమతించారు. సాయంత్రం ఐదు గంటలు ముగిసే సరికి 70, 50 శాతం పోలింగ్ అయినట్లు, పోలింగ్ అధికారులు తెలియజేశారు పోలింగ్ ముగిసిన అనంతరం ఇవీయంలు తరలించేందుకు పోలీస్ పహారా మధ్య ఏర్పాట్లు చేశారు.

భూదాన్‌పోచంపల్లి: పురపాలక కేంద్రం మండల వ్యాప్తంగా అన్ని , గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిశాయి. మొత్తం 59 పోలింగ్ కేంద్రాల ద్వారా పోలింగ్ నిర్వహించారు మండల వ్యాప్తంగా ఓటర్లు 42 వేల ఎనిమిది వందల యాభై ఒకటి. మధ్యాహ్నం మూడు గంటల సమయం వరకు పోలింగ్ ఓటర్లు 21 263 ఓటు హక్కును వినియోగించుకున్నారు. శాతం49.63% సాయంత్రం వరకు పోచంపల్లి పురపాలక కేంద్రంలో పోలింగ్ కేంద్రాల్లో సాయంత్రం.బారులు తీరిన ప్రజలు రాత్రి వరకు కొనసాగే పరిస్థితి ఉంది అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఎన్నికల సరళి తెలుసుకున్నారు. సమయానికి ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు మీరాబాయి తెలిపారు ఎస్సై విక్రం రెడ్డి పోలింగ్ కేంద్రాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన బందోబస్తు ఏర్పాటు చేశారు.


భూదాన్‌పోచంపల్లి..

రాజపేట : అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కార్యక్రమం సందర్భంగా గురు వారం ఆలేరు అసెంబ్లీ పరిధిలోని రాజాపేట మండలంలో అన్ని గ్రామాలలో జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటల వరకే ఓటర్లు మొత్తం 40 బూతులవద్ద ఓటు కోసం క్యూ లైన్ లో నిలుచున్నారు. సాయంత్రం ఐదు గంటల వరకు 74.62 రిటర్నింగ్ ఆఫీసర్ తెలిపారు. సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని కేంద్రాల వద్ద ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు. మండలంలోని 23 గ్రామ పంచాయతీలు మధిర గ్రామాలలో మొత్తం 29,364 ఓట్లు ఉండగా పురుషులు 14,653 మహిళలు 14,711 ఓట్లు ఉన్నాయి. మండలంలో నాలుగు సమస్యాత్మక, ఏడు సెమీ క్రిటికల్ గ్రామాలు ఉండగా ప్రత్యేక పోలీసు బందోబస్తు పోలింగ్ కేంద్రాల వద్ద నిర్వహించారు . ఎన్నికల్లో 21 మంది పోటీ చేస్తుండగా నలుగురు అభ్యర్థులు రాజపేట మండలం నుండి పోటీలో ఉండగా వారితోపాటు మాజీ మంత్రి మోత్కూపల్లి నర్సింలు, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్ కుమార్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూకంటి ప్రవీన్ పలువురు ప్రముఖులు వారి గ్రామాలలో ఓటును వినియోగించుకున్నారు.పోలింగ్ సమయంలో కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు.

ఆత్మకూర్ ఎం: రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు మండలంలో మొత్తం 24,654 ఓటర్లు ఉన్నారు, ఇందులోమహిళా12,097, పురుషులు12,557 ఓటర్లు ఉన్నారు. మండల వ్యాప్తంగా34 పోలింగ్ కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేశారు, ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ మండలంలోని ఎక్కువ గ్రామాల్లో సాయంత్రం 6 గంటలకు ప్రశాంతంగా ఎన్నికలు మూశాయి, మండల కేంద్రంతో పాటు తుక్కాపూర్, దుప్పెల్లి, పల్లె పహాడ్ గ్రామాల్లో ఉదయము కన్నా మధ్యాహ్నం సమయంలో ఓటర్లు ఎక్కువ మంది రావడంతో ఆ గ్రామాలలో రాత్రి సుమారు 9 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందని, మండలంలోని అన్ని గ్రామాల్లో ఎన్నికలు ముగిసిన తర్వాతఎంతమంది ఓటు హక్కు వినియోగించుకున్నారు సంఖ్య పర్సంటేజ్ తెలియజేస్తామని మండల ఎన్నికల అధికారి ఆండాలు తెలిపారు.మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్ ఐ నాగరాజు భారీగా పోలీస్ బందోబస్తుఏర్పాటుచేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు.

ఓటుహక్కునువినియోగించుకున్న బిక్షమయ్య గౌడ్

రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలలో ఓటు వేసేందుకు ఆలేరు మాజీ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ స్వగ్రామమైన మండలంలోని పారుపల్లి గ్రామంలో బూడిద బిక్షమయ్య గౌడ్ సతీమణి బూడిద సువర్ణ తో కలిసి గురువారం ఓటు వేసి, తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

వలిగొండ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలో వివిధ గ్రామాలలో గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది మండలంలో మొత్తం 47 వేల 737 ఓట్లు ఉన్నాయి మొత్తం వలిగొండ మండలంలో భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన పోలింగ్ బూతులు 62 ఉన్నాయి ఓటింగ్ పోలింగ్ శాతం 1:00 వరకు 50 శాతం మూడు గంటల వరకు 71శాతం చివరి వరకు 90.56% పోలింగ్ జరిగింది భువనగిరి నియోజకవర్గంలో టిఆర్ఎస్ పైల శేఖర్ రెడ్డి కాంగ్రెస్ కుంభం అనిల్ కుమార్ రెడ్డి సిపిఎం కొండమడుగు నరసింహ బిజెపి గూడూరు నారాయణరెడ్డి మిగతా స్వతంత్ర అభ్యర్థులు పోటీలో ఉన్నారు మండలంలో వలిగొండ పట్టణానికి చెందిన కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్థానికులు అయినందున అతనికి మండలం కేంద్రంతో పాటు మండల పరిధిలో మొత్తం గతంలో 2018 ఎన్నికల్లో పైల శేఖర్ రెడ్డి కన్నా అదనంగా 3000 మెజార్టీ వచ్చిన విషయం తెలిసింది 2023 ఎన్నికల్లో అనిల్ రెడ్డికి పైళ్ల శేఖర్ రెడ్డి కన్న అదనంగా ఓట్లు వచ్చే అవకాశం ఉన్నదని ఓటర్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

ఓటు వేసిన కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరి : కాంగ్రెస్ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ వలిగొండలో తన స్వగ్రామమైన తన ఓటును వినియోగించుకున్నారు.


ఆత్మకూర్ఎం


భూదాన్‌పోచంపల్లి

రెండు ఈవీఎంలతో స్వతంత్ర అభ్యర్థులకు లాభం... ప్రధాన అభ్యర్థులకు నష్టం

నవతెలంగాణ-రాజపేట

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆలేరు నియోజకవర్గంలో 21 మంది పోటీలో ఉండగా గురువారం జరిగిన పోలింగ్ సందర్భంగా పలువురు ఓటర్లు తమ అభిప్రాయాన్ని చెప్పారు. 21 మంది పోటీ ఉండగా రెండు ఈవీఎంలను ఏర్పాటు చేశారు. మొదటి ఈవీఎం లో ప్రధాన పార్టీలు వరుసగా కాంగ్రెస్ , బీఆర్ఎస్ బీజేపీలు ఉండగా రెండవ ఈవీఎం లో మొదటి మూడు స్థానాల్లో స్వతంత్ర అభ్యర్థులు గుజ్జుల రామచంద్రారెడ్డి గన్న కిసాన్ గుర్తు, గున్న శ్రీదేవి బీరువా గుర్తు జెల్లీ శ్రీకాంత్ కత్తెర గుర్తులు ఉండగా కొందరు ఓటర్లు అయోమయానికి గురై మొదటి ఈవీఎం కు బదులు రెండవ ఈవీఎం లో ఓట్లు వేసినట్లు కొందరు చెప్పారు. దీంతో సదరు స్వతంత్ర అభ్యర్థులకుఓట్లు పెరిగే అవకాశాలున్నాయి.



ఆడపు రాజశేఖర్ కుటుంబాన్ని ఆదుకోవాలి

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట మండలం చిన్న కందుకూరు గ్రామం గురువారం, వికలాంగుడైన ఆడపు రాజశేఖర్ అనారోగ్యంతో మృతిచెందారని, ఆయన కుటుంభాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఎన్‌పీఆర్‌డీ జిల్లా ప్రధానకార్యదర్శి వనం ఉపేందర్ కోరారు. గురువారం రాజశేఖర్ మృతదేహాన్ని ఆయన సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాజశేఖర్ మరణంతో కుటుంబం నిరాశ్రయులైందన్నారు. ప్రభుత్వం వెంటనే కుటుంబానికి 25 లక్షలు ప్రకటించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బొల్లెపల్లి స్వామి మహిళా కార్యదర్శి కొత్త లలిత జిల్లా నాయకులు కొండాపురం మనోహర ఎర్ర సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఐలయ్య గెలుపు కోసం ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-రాజాపేట



రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో గురువారం ఉదయం శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య గురువారం జరిగినఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘునాథపురం సర్పంచ్ గాడి పెల్లి శ్రవణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట్ర పద్మశాలి యువజన సంఘం ఆర్గనైజింగ్ సెక్రెటరీ సామల భాస్కర్ లు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, బింగి రమేష్, డొంకెన భాస్కర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

బారులు తీరిన ఓటర్లు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



చౌటుప్పల్ మున్సిపాలిటీ తంగడపల్లి ప్రాథమిక పాఠశాలలో 52వ బూతు వద్ద 5:00 గంటలకే పోలీసులు గేటు వేశారు.ఈ ప్రాథమిక పాఠశాలలో రెండు బూతులు ఉన్నాయి పోలింగ్ బూత్ 52లో 1301 ఓటర్లు ఉన్నారు ఉదయం 7 గంటల నుంచి ప్రారంభమైన ఎన్నికల ప్రక్రియ 5గంటల వరకు ఓటర్లు లైన్‌లోనే భారీగా నిలుచున్నారు. ఎన్నికల ప్రిరీసైడింగ్ అధికారి లైన్లో నిలుచున్న ఓటర్లకు సీరియల్ గా నెంబర్లు కేటాయించారు.ఓటర్లు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ బూతులో ఎక్కువ ఓటర్లు ఉండేసరికి చాలా ఇబ్బంది కలుగుతుందని ఓటర్లు చెప్తున్నారు.నీళ్ల లేవు, మహిళా ఓటర్లు లైన్లో నిల్చొని కాలు నొప్పులు పెడుతున్నాయని త్రీవ ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల అధికారులు స్పందించి ఇప్పటికైనా ఈ బూత్ లో ఉన్న ఓటర్లను మరొక బూత్ ఏర్పాటు చేయాలని అంటున్నారు.

ఈవీఎంలో భవితవ్యం..!

మొదటిపేజీ తరువాయి...

సీపీఐ(ఎం) కార్యకర్తల మధ్య వాగ్వివాదం జరిగింది. పోలీసులు వచ్చి కార్యకర్తలను అక్కడి నుంచి పంపించటంతో గొడవ సద్దుమణిగింది.యాదాద్రి భువనగిరి జిల్లాలో 94 భువనగిరి 97 ఆలేరు నియోజకవర్గాల్లో ఉదయం మందకోడిగా పోలింగ్ సాగింది. పార్టీలు కొన్నిచోట్ల డబ్బులు ఇవ్వలేదని సాకుతో ఓటర్లు ఇంటి వద్దను ఓటు వేయమని మొండికేశారు. వాళ్ళని ద్వితీయ శ్రేణి నాయకులు కాళ్ళ వేలవడి డబ్బులు ఇచ్చి పోలింగ్ కేంద్రాలకు వచ్చేటట్లు చేసినట్లు సమాచారం. భువనగిరి నియోజకవర్గం లోసాయంత్రం వేళలో ఒక్కసారిగా ధన ప్రభావంతో ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు రావడంతో రాత్రి ఏడు గంటల వరకు పోలింగ్ నడిచింది. ఆలేరు మండలం కొలన్ పాక గ్రామంలోడీసీసీబీచైర్మెన్, పోలింగ్ ఏజెంట్ గొంగిడి మహేందర్ రెడ్డి వాహనంపై కాంగ్రెస్ కార్యకర్తలు రాళ్లతో దాడి చేశారు.దీంతో కొంత తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలకేంద్రంలోని పోలింగ్‌బూత్‌లో ఈవీఎం 30 నిమిషాల పాటు మోరాయించింది.అదేమండలంలోని బేతవోలుగ్రామంలో కాంగ్రెస్,బీఆర్ఎస్ కార్యకర్తల మధ్యస్వల్ప ఘర్షణ జరిగింది.మోతె మండలంలోనిసిరికొండలో పోలింగ్‌కేంద్రాన్ని పరిశీలించేందుకు బీఆర్ఎస్ కోదాడ మాజీ ఇన్‌చార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి రాగా కాంగ్రెస్ వర్గీయులు అడ్డుకున్నారు.దీంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ వర్గీయుల మధ్య స్వల్ప ఘరణ జరిగింది.నకిరేకల్ . నియోజకవర్గంలోని సుమారు 20 నుండి 30 పోలింగ్ కేంద్రాలలో రాత్రి 8 గంటల వరకు పోలింగ్ జరిగింది. దేవరకొండ నియోజకవర్గంలో మండలంలోని తాటి కోల్ గ్రామంలో కాంగ్రెస్ ,బీఆర్ఎస్ కార్యకర్తలు పోలింగ్ చిట్టీల పంపిణీ సందర్భంగా వాదోపవాదులు జరగడంతో దేవరకొండ సీఐ నాగభూషణం రావు ఇరు పార్టీల కార్యకర్తలకు నచ్చజెప్పి పంపించారు. ఈవీఎంలు ఓటు ధ్రువీకరణలో ఆలస్యం కావడంతో ఓటు వేసేందుకు గంటల కొద్ది క్యూలో నిలబడాల్సి వచ్చింది .మండలంలోని కట్టకుమ్ము తండా73 పోలింగ్ కేంద్రంలో ఈవీఎం మొరాయించడం వల్ల మరొక ఈవీఎం మార్చడంతో అరగంట ఆలస్యమైంది.చందంపేట మండలం అచ్చంపేట పట్టి చందంపేట 232 పోలింగ్ కేంద్రం ,హంక్య తండా 235 పోలింగ్ కేంద్రం, పో గిల్ల 253 పోలింగ్ కేంద్రం, పీఏ పల్లి మండలం పోల్కంపల్లి 264 పోలింగ్ కేంద్రం ,పెద్దగట్టు 297 పోలింగ్ కేంద్రం, చింతపల్లి మండలం కురుమేడు 16 పోలింగ్ కేంద్రం లలో వివి ప్యాడ్ లు మొరాయించడంతో కొత్త వాటిని మార్చారు.


చండూరులో..

ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

- మూడు చోట్ల మోరాయించిన ఈవీఎంలు
- భోగారం గ్రామంలో స్వల్ప ఘర్షణ

నవతెలంగాణ-రామన్నపేట

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సాధారణ ఎన్నికలు మండల వ్యాప్తంగా గురువారం ప్రశాంతంగా జరిగాయి. మండలంలోని 24 గ్రామాలు, 14 మధిర గ్రామాలలో 44,183 మంది ఓటర్లు ఉండగా 59 పోలింగ్ స్టేషన్లను అధికారులు ఏర్పాటు చేశారు. ప్రతి పోలీస్ స్టేషన్లో పోలింగ్ అధికారితోపాటు ఐదుగురు ఉద్యోగులు గ్రామపంచాయతీ సిబ్బంది విధుల్లో పాల్గొన్నారు. పోలింగ్ స్టేషన్లో వెలుతురు, మంచినీటి సౌకర్యము కల్పించడంతోపాటు ప్రాథమిక చికిత్సకు సంబంధించిన మందులను అందుబాటులో ఉంచారు. ప్రతి పోలింగ్ స్టేషన్ లో వృద్ధులు, వికలాంగులకు నూతన వీల్ చైర్స్ ను ఏర్పాటు చేశారు. పలు గ్రామాలలో పోలింగ్ స్టేషన్ బూతు ఏర్పాటు చేసిన పాఠశాల గేటు నుండి దూరంగా ఉండడంతో వృద్ధులు, వికలాంగులకు సంబంధించిన వాహనాలను బూతు దాకా తీసుకెళ్లడానికి అధికారులు అనుమతించకపోవడంతో వీల్ చైర్ లో వృద్ధులను, వికలాంగులను తీసుకెళ్లడానికి సిబ్బంది చాలా ఇబ్బంది పడ్డారు. మండలంలోని రామన్నపేట 37వ బూతులో మధ్యలో ఈవీఎం మోరాయించడంతో కొత్త ఈవీఎంను ఏర్పాటు చేశారు. నిదానపల్లి, లక్ష్మాపురం, కుంకుడు పాముల గ్రామాలలో ఈవీఎంలు అర్ధగంటసేపు మొరాయించినట్లు సమాచారం. మండలంలోని సిరిపురం, వెల్లంకి, ఇంద్రపాలనగరం, మునిపంపుల గ్రామాల్లోని పోలింగ్ బూతుల వద్ద ఓటర్లు బారులు తీరి కనిపించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్, సీపీఐ (ఎం), బిజెపి, బీఎస్పీ పార్టీలవారు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసుకొని ఓటర్లకు పోలింగ్ చీటీలు రాసిస్తూ సహకరించారు. మండలంలోని నీర్నెముల గ్రామంలో వివిధ పార్టీల వారు గుమ్మిగుడి ఉండడంతో పోలీసులు వారిని చెదరగొట్టారు. బోగారం గ్రామంలో స్వల్ప ఘర్షణ చోటు చేసుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులకు ఉన్నాయి. పోలీసులు కలగజేసుకొని పరిస్థితిని అదుపులోనికి తీసుకొచ్చారు. ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద పోలీసు పికెటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు అత్యవసర మొబైల్ టీములు కూడా ఏర్పాటు చేసి ఎలాంటి ఘర్షణ వాతావరణం చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఓటు హక్కు వినియోగించుకున్న హైకోర్టు న్యాయమూర్తి లక్ష్మణ్

తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి కూనూరు లక్ష్మణ్ తన స్వగ్రామమైన మండలంలోని భోగారం గ్రామంలో కుటుంబంతో సహా తన హక్కును వినియోగించుకున్నారు. బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి నకిరేకంటి మొగులయ్య మండల కేంద్రంలోని సంజీవయ్య నగర్ లోని పోలింగ్ స్టేషన్లో, మండలంలోని మునిపంపుల గ్రామంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ తన కుటుంబ సభ్యులతో సహా ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలోని సిరిపురం గ్రామంలో జెడ్పీటీసీ పున్న లక్ష్మీజగన్మోహన్, కక్కిరేణి గ్రామంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి బలరాం ఓటు హక్కును వినియోగించుకున్నారు. దూరంగా ఉన్న పోలింగ్ స్టేషన్లకు ఆటోల్లో ఓటర్లను వివిధ పార్టీల వారు తరలించారు. నూతన ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఉత్సాహం చూపారు. మండలంలోని కక్కిరేణి గ్రామంలో 2000 మంది ఓటర్లు ఉండగా వీరికి రెండు పోలింగ్ బూతులు ఉండడంతో ఇబ్బంది పడ్డామని ఆ గ్రామ ఓటర్లు తెలిపారు.

ఓటింగ్ సరళిని పరిశీలించిన పలు పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థులు

నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని మండలంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సరళని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య, సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులు, కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం, బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి నకిరేకంటి మొగులయ్య మండల కేంద్రంలోని పోలింగ్ స్టేషన్లోని బూతులకు వెళ్లి పరిశీలించారు.

భువనగిరిరూరల్ : అసెంబ్లీ సాధారణ ఎన్నికలు భువనగిరి మండలంలో ప్రశాంత వాతావరణంలో గురువారం ప్రజలు ఓటు హక్కును వినియోగించుకున్నారు.. మండల వ్యాప్తంగా 85 శాతం జరిగినట్లు అధికారుల


రామన్నపేటలో..

సమాచారం. ఈవీఎంలు కొన్నిచోట్ల సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా గంటల తరలి నిలబడడం ఓటు, వేసేసరికి వేరే బూత్ అని చెప్పడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఉదయం 7 గంటలకే ఓటింగ్ ప్రారంభమైనప్పటికీ, ప్రజలు ఆలస్యంగా ఓటింగ్ కేంద్రానికి చేరుకున్నారు. కొన్నిచోట్ల ఈవీఎంలు మొరాయించాయి. పోలింగ్ ప్రారంభమైన గంటవరకు మందకొండి గా కొనసాగింది.సాయంత్రం ఐదు గంటలకు పోలింగ్ ముగిసినప్పటికీ 70 మంది ఓటర్లు, క్యూ లైన్‌లో నిలుచున్నారు. నమాజ్ పెల్లి గ్రామంలో 102 ఏండ్ల గల అతికం రుక్కమ్మ ఓటు హక్కును వినియోగించుకున్నారు.


రామన్నపేటలో..
ఓటు హక్కు వినియోగించుకున్న న్యూ ఓటర్

మండలంలో ఓటు హక్కును వినియోగించుకున్న ప్రముఖులు

ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో సిపిఎం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొండమడుగు నరసింహ ,భువనగిరి మండలంలోని వడపర్తి గ్రామంలో జెడ్పీచైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతారం గ్రామంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, బొమ్మాయి పెల్లిలో ఉద్యమ నాయకులు జిట్ట బాలకృష్ణారెడ్డి, బస్వాపురం గ్రామంలో భువనగిరి ఎంపీపీ నారాల నిర్మల వెంకటస్వామి యాదవ్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎంపీటీసీలు, సర్పంచులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

సంస్థాన్ లో 92.44శాతం ఓటింగ్

సంస్థాన్‌నారాయణపురం : మండలంలో 38,542ఓట్లకు గాను 35728ఓట్లు పోలుగా 92.44శాతం ఓటింగ్ నమోదు అయినట్లు మండల ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు. గురువారం నిర్వహించిన ఎన్నికల్లో ఈవీఎంల మొరాయింపు మినహాయిస్తే ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండల కేంద్రంలోని 99 పోలింగ్ బూత్ లో ఎర్ర సందీప్, 100 కోలింగ్ కేంద్రంలో ఖండాల సత్తయ్య ఓట్ల ను ఇతరులు వేసి పోవడంతో పోలింగ్ బూత్ ఏజెంట్ల ఒప్పందం మేరకు అధికారులు ఇద్దరి చేత టెండర్ ఓట్లు వేయించారు.మండలంలోని దాకు తండా,గంగ మూల, గాంధీ నగర్ తండా బూతుల్లో ఈవీఎంలు అరగంట పాటు మొరాయించాయి. టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తన సతీమణి అరుణతో కలిసి లింగం వారి గూడెంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. బీజేపీ అభ్యర్థి చలమల కృష్ణారెడ్డి తన సతీమణి రజిత కొత్త కలిసి మల్లారెడ్డిగూడెంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. సీపీఐ(ఎం) అభ్యర్థి దోనూరు నర్సిరెడ్డి తన సతీమణి నిర్మల తో కలిసి అల్లం దేవి చెరువు గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్థానికేతరుడు కావడంతో తన ఓటు తాను వేసుకోలేక పోయారు. లచ్చమ్మ గూడెం గ్రామంలో కొన్ని రాజకీయ పార్టీల నాయకులు ఓటర్లతో ప్రమాణం చేయించుకుని డబ్బులు చెల్లించినట్లు తెలిసింది .చిల్లాపురం గ్రామపంచాయతీ పరిధిలోని కొర్ర తండా లో కొంతమంది తమకు డబ్బులు ఇవ్వలేదని ఓ నాయకుని ఇంటి ముందు డబ్బుల కోసం గుమ్మడి గారు. గంగమూల్ల తండాలో ఒక పార్టీ నాయకులు తమకు డబ్బులు ఇవ్వలేదని ఇచ్చేవరకు ఓట్లు వేయమని బిస్మించి కూర్చున్నారు. మండలంలోని జనగాం గ్రామంలో ఓటర్లు వందల సంఖ్యలో బారులు తీరారు. వృద్ధ ఓటర్ల కోసం ప్రభుత్వ యంత్రాంగం సరైన వసతులు కల్పించకపోవడంతో ఓటర్లు కొంత ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు ఎలక్షన్ బూతుల వద్ద ఓటింగ్ సరళిని పరిశీలించారు.

మర్రిగూడ : మర్రిగూడ మండలంలోని 18 గ్రామ పంచాయతీల 33 పోలింగ్ కేంద్రాలలో గురువారం ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది.మండలంలో మొత్తం:29580 (14661 పురుషలు,14919 మహిళలు)ఓట్లకు గాను,26733 ఓట్లు (13429 పురుషులు,13304 మహిళలు) (90.38%) ఓట్లు పోలైనట్లు ఎన్నికల అసిస్టెంట్ రిటర్న్ అధికారి బక్క శ్రీనివాసులు తెలిపారు.ఎరగండ్లపల్లి,సరంపేట,కుదాభక్షపల్లి,రాంరెడ్డిపల్లి గ్రామపంచాయతీలు మినహా మిగతా గ్రామపంచాయతీలో 6:00 లోపే పోలింగ్ ప్రక్రియ పూర్తయినట్లు ఈ నాలుగు గ్రామ పంచాయతీలలో సాయంత్రం నాలుగు గంటల తర్వాత ఎక్కువ క్రౌడ్ ఉండడంతో 7:30 వరకు పోలింగ్ నిర్వహించినట్లు ఆయన తెలిపారు.అదేవిధంగా నాంపల్లి సీఐ నవీన్ కుమార్ ,ఎస్సై కే.రంగారెడ్డి మాట్లాడుతూ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదని,మొత్తం మండలంలోని 18 గ్రామపంచాయతీలలో ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని తెలిపారు.

చిట్యాలటౌన్ : మండలంలో గురువారం పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. చిట్యాల మున్సిపాలిటీ తో పాటు మండలంలోని 18 గ్రామాల్లో జరిగిన పోలింగ్లో ఓటర్లు వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు పోలింగ్ ఉదయము కాస్త నెమ్మదిగా జరుగగా 10 గంటల తర్వాత పుంజుకుంది స్థానికంగా ఉన్న ఓటర్లు ఇతర ప్రాంతాల్లో నివసించేవారు ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఆయా పోలింగ్ కేంద్రాల వద్దకు చేరుకొని ఓటు వేసేందుకు లైన్లో నిలుచున్నారు. మొదటిసారి ఓటు హక్కును వినియోగించుకునే ఓటర్లు ఉత్సాహంగా ఓటు వేశారు. వృద్ధులు కూడా పోలింగ్ కేంద్రాలకు వచ్చి వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. బాలింతలు చిన్నారులతో కలిసి పోలింగ్ కేంద్రాలకు చేరుకొని ఓటు వేశారు. సుంకెనపల్లిలో వివి పేట్ మిషన్ మొరాయించడంతో గంటపాటు పోలింగ్ నిలిపివేశారు. సరి చేశాక పోలింగ్ యధావిధిగా కొనసాగింది ఎలికట్టే గ్రామంలో ఈవీఎం మొరాయించడంతో దాన్ని సరిచేసి పోలింగ్ కొనసాగించారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా చిట్యాల మండలంలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మండలంలోని వట్టిమర్తి జడ్‌పిహెచ్ఎస్‌లో బిఎస్‌పి ఎమ్మెల్యే అభ్యర్థి మేడి ప్రియదర్శిని ఓటు హక్కును వినియోగించుకున్నారు. చిట్యాల పట్టణంలోని జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కూనూరు సంజయ్ దాస్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వెలిమినేడులో పోలింగ్ కేంద్రాన్ని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం, సీపీఐ(ఎం) అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులు సందర్శించారు. చిట్యాలలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పరిశీలించారు. స్థానిక నాయకులు ఓటర్లను పలకరించారు

చండూరు : చండూరు పురపాలికలోని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన 207, 210 యూత్ పోలింగ్ కేంద్రంలో ఓటింగ్ ప్రాసెస్ నెమ్మదిగా జరగడంతో బారులు తీరిన ఓటర్లు సుమారు మూడు గంటల పాటూ క్యూలైన్లో నిరీక్షించాల్సి వచ్చింది. మున్సిపాలిటీలో ఎక్కువ ఓట్లు ఉన్న రెండు పోలింగ్ బూత్‌లను ఒకటే గదిలో ఏర్పాటు చేయడం వలన రద్దీ ఎక్కువగా ఉన్నట్టు అధికారులు తెలిపారు. ఈ రెండు పోలింగ్ బూత్లోకి ఒకే ఇరుకైన గేట్ ద్వారా ఓటర్లను పంపడం వలన ప్రవేశ మార్గం రద్దీ ఏర్పడి ఓటర్లు అవస్థలు పడ్డారు. పోలింగ్ సాయంత్రం 5 గంటలకు ముగిసినప్పటికి ఎక్కువ మొత్తంలో భారీగా ఓటర్లు బారులు తీరారు. ఇక్కడ ఓటు హక్కు వినియోగించుకునేందుకు సుమారు 3 గంటల పాటు వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. వృద్ధులు, మహిళలు అంత సమయం వేచి ఉండలేక నేలపై కూర్చోగా,మరికొందరు కుర్చీలు తెప్పిచ్చుకొని కూర్చున్నారు. తాగు,నీరు లేక ఓటర్లు ఇబ్బందులకు గురికావటంతోనాయకులు వాటర్ బాటిల్స్ ను సప్లయ్ చేశారు. దీంతోఅధికారుల తీరుపై ఓటర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు.

నవతెలంగాణ



నీటి పంపకాల విషయంలో రాజీ పడేది లేదు

- ఆంధ్రప్రదేశ్ మొండివైఖరితో తొండి చేస్తుంది
- నాగార్జునసాగర్ నీటి వివాదంపై మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ ప్రజలు తమ హక్కు వదులుకోవడానికి సిద్ధంగా లేరని,నీటి పంపకాల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు. సాగర్ వివాదంపై గురువారం ఆయన జిల్లాకేంద్రంలో మీడియాతో మాట్లాడారు.సాగర్ నీటివిషయంలో మొదటి నుండి ఆంధ్రప్రదేశ్ మొండిగా వ్యవహరిస్తోందన్నారు. ఏపీ సీఎంలు చంద్రబాబునాయుడు, వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాల్లో కృష్ణా నీటిసమస్య కొనసాగుతుందన్నారు.కేంద్రం కృష్ణానీటి పంపకాలలో సరైన నిర్ణయం తీసుకోకపోవడంతోనే సమస్య వస్తుందన్నారు.ఆంధ్రప్రదేశ్ మొండివైఖరితో తొండి చేస్తుందన్నారు.ఎట్టి పరిస్థితుల్లో మా రాష్ట్ర వాటా నుండి ఒక్క చుక్క కూడా పోనివ్వమని తెగేసి చెప్పారు.సాగు,తాగు నీటి కోసం మేమంతా సాగర్‌పై ఆధారపడి ఉన్నామన్నారు.కోట్లాది మంది ప్రజల జీవితాలతో చెలగాటమాడే పద్దతిలో ఆంధ్రప్రదేశ్ వ్యవహారం సరికాదన్నారు.ఆంధ్రా తీరును సహించబోమన్నారు.కేసీఆర్ ఉన్నంత కాలం మా హక్కుల్ని హరించడం ఎవరి వల్ల కాదన్నారు.నీటివివాదం అడ్డంపెట్టుకుని చిల్లర రాజకీయం చేసే అలవాటు మాకు లేదన్నారు.



ఎన్నికల సరళిని పరిశీలించిన సీపీఐ(ఎం) అభ్యర్థి మల్లు లక్ష్మీ

నవతెలంగాణ-పాలకవీడు

మండలంలోని అన్ని గ్రామాల్లో ఎన్నికల ప్రక్రియ సజావుగా ముగిసింది.మండలంలోని గుడుగుంట్లపాలెం, పాలకవీడు, బొత్తలపాలెం గ్రామాలలోని పోలింగ్‌బూత్‌లను గురువారం సీపీఐ(ఎం) హుజూర్‌నగర్ ఎమ్మెల్యే మల్లులక్ష్మీ పరిశీలించారు. ఓటింగ్ జరిగిన తీరును, పోలైన ఓటింగ్ శాతాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయా గ్రామాల్లోని ప్రజలను పలకరిస్తూ కలియదిరిగారు.ఈ కార్యక్రమంలో మండలకార్యదర్శి కందగట్ల అనంతప్రకాష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు యాదగిరిరావు, వార్డు సభ్యుడు, ఆ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి ఆర్లపూడి వీరభద్రం, పార్టీ మండల కమిటీ సభ్యుడు వడ్డె సైదయ్య, భానుమతమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైనది

- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



ఐదేండ్ల మన తలరాతను, రాష్ట్ర ప్రగతిని నిర్ణయించే ఓటును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని రాష్ట్ర మంత్రి, బీఆర్ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక విద్యానగర్‌లోని చైతన్య స్కూల్ బూత్ నెంబర్ 95లో సతీమణి సునీత, కుమారుడు వేమన్‌రెడ్డి, కూతురు లహరితో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు . అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైనది, బలమైనది శక్తివంతమైనదన్నారు.మన అధికారాన్ని ఇతరులకు ఇచ్చి పరిపాలించమని ఇచ్చే గొప్ప అవకాశమైన ఓటు వేసేటప్పుడు జాగ్రత్తగా ఆలోచించుకొని వేయాలని కోరారు.ఓటు వేయకపోతే తీవ్ర నష్టం వాటిల్లుతుందని తెలిపారు.ఎన్ని అవంతరాలు వచ్చినా సమయాన్ని కేటాయించి ఓటు వేయాలని ప్రజలకు మంత్రి విజ్ఞప్తి చేశారు.

పలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి హనుమంతు కె.జెండగే

నవతెలంగాణ-భువనగిరి



గురువారం రాష్ట్ర ఎన్నికలను పురస్కరించుకొని అరోరా ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ హనుమంతు కె. జెండగే పరిశీలించారు. ఆలేరు జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ 178 ,188, 189 పోలింగ్ కేంద్రాలను భువనగిరి నియోజకవర్గ లోని రాయగిరి 49వ పోలింగ్ కేంద్రంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ కె భాస్కరరావు పరిశీలించారు. తమ కుటుంబ సభ్యులతో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జనరల్ అబ్జర్వర్ ఆలేరు నియోజకవర్గంలోని యాదగిరిపల్లి 145,146,147 లో ఉదయం నిర్వహించిన మాక్ పోలింగ్ పరిశీలించారు. రాయగిరి 49వ పోలింగ్ కేంద్రం బీబీనగర్ ,పోచంపల్లి పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్ రాకేష్ ఆలేరు నియోజకవర్గంలోని ఆలేరు, వంగపల్లి యాదగిరిగుట్ట, భువనగిరి నియోజకవర్గం లోని జూలూరు కేంద్రాలను పరిశీలించారు. పోలీస్ అబ్జర్వర్ విపుల్ కుమార్ పోచంపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ గూడూరు, సైదాపురం, ఆలేరు దివ్యాంగ మహిళ మోడల్ పోలింగ్ కేంద్రాలను, బీబీనగర్ మండలంలోని బీబీనగర్, కొండమడుగు, భువనగిరి పట్టణంలోని బాగార్‌పేట, రాయగిరి కేంద్రాల్లో వల్నరబుల్ కేంద్రాలను పరిశీలించారు. పోలీసులు కొన్ని పోలింగ్ స్టేషన్లో వద్ద ప్రశాంతంగా ఉన్నా అత్యుత్సాహంతో చెదరగొట్టడానికి ప్రయత్నించారని పలువురు పార్టీ నాయకులు విమర్శించారు. ప్రశాంతంగా జరగడంతో ఊపిరి పీల్చుకున్నారు.

ఉదయం మందకోడిగా సాగిన పోలింగ్



- మధ్యాహ్నం తర్వాత పుంజుకున్న వైనం
- అడుగడుగునా ధనప్రభావం

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాలో 94 భువనగిరి 97 ఆలేరు నియోజకవర్గాల్లో ఉదయం మందకోడిగా పోలింగ్ సాగింది. పార్టీలు కొన్నిచోట్ల డబ్బులు ఇవ్వలేదని సాకుతో ఓటర్లు ఇంటి వద్దను ఓటు వేయమని మొండికేశారు. వాళ్ళని ద్వితీయ శ్రేణి నాయకులు కాళ్ళ వేలవడి డబ్బులు ఇచ్చి పోలింగ్ కేంద్రాలకు వచ్చేటట్లు చేసినట్లు సమాచారం. భువనగిరి నియోజకవర్గం లో 9 గంటలకు 8.6 ఆలేరు నియోజకవర్గం 8.65 శాతం, 11 గంటలకు భువనగిరి 23.34, ఆలేరు 25.18, మధ్యాహ్నం 1:00కు భువనగిరి 43,ఆలేరు 47,భువనగిరి 5 గంటలకు 61.26 , ఆలేరు 66.71, భువనగిరి ఐదు గంటలకు 81.04 ఆలేరు 75.75,ఓటింగ్ నమోదు అయింది. సాయంత్రం వేళలో ఒక్కసారిగా ధన ప్రభావంతో ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు రావడంతో రాత్రి ఏడు గంటల వరకు పోలింగ్ నడిచింది. ఉదయము ఓటు వేయడానికి నూతన ఓటర్లు ఆసక్తి చూపారు. కాని మిగతావారు ఆసక్తి చూపలేదు. భువనగిరి ఆలేరు నియోజకవర్గంలో స్పష్టంగా ధన ప్రవాహం కనబడ్డది ఉదయం కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలో పోటాపోటీగా డబ్బులు పంచారు. సిపిఎం కార్యకర్తలు ఉదయం నుండే పోలింగ్ కేంద్రాలకు దూరంలో నిలబడి ఓటర్లను ఓటు అభ్యర్థించారు.



ఓటేసిన 101 ఏండ్ల వృద్ధురాలు

నవతెలంగాణ-నూతనకల్

మండలకేంద్రంతో పాటు మండల పరిధిలోని 17 గ్రామ పంచాయతీలలో శాసనసభ ఎన్నికల ప్రక్రియ చిన్న చిన్న ఘర్షణలు, వాగ్వివాదాలు మినహా ప్రశాంత వాతావరణంలో ముగిసింది.తమ ఓటు హక్కును 18 సంవత్సరాల నుండి 101 సంవత్సరం వరకు ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలపరిధిలోని మిరియాల గ్రామంలో జుజ్జూరు బుచ్చమ్మ 101 వయస్సులో కూడా ఓటు హక్కును వినియోగించుకుంది.

ఓటు వేసిన102 ఏండ్ల వృద్ధురాలు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలంలో నమోత్ పల్లి గ్రామానికి చెందిన అతికం రుక్కమ్మకు 102 ఏండ్లు. గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగొచుకుంది.

